


www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

బుధవారం | 21 | జనవరి | 2026 | పేజీలు: 08


## అక్షిత ప్రతి అక్షరం
# సువర్ణం..సుమధురం

8

ప్రజల చేతుల్లో పాశుపతాస్త్రం

స్ఫూర్తిదాయక కథనాలతో ప్రజల మన్ననలు పొందిన అక్షిత

పత్రిక యజమాన్యానికి హృదయపూర్వక అభినందనలు శుభాకాంక్షలు

నీలం మధు ముదిరాజ్


అక్షిత జాతీయ తెలుగు దినపత్రిక నూతన సంవత్సర 2026 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్



## మహిళా సంఘాల
# పటిష్టవంతం

### గ్రామీణ ఉపాధి విస్తరణపై జిల్లా స్థాయి సమీక్ష

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం, అక్షిత ప్రతినిధి :** జిల్లాలో మహిళా స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీలు) బలోపేతం, గ్రామీణ జీవనోపాధి అవకాశాల విస్తరణ లక్ష్యంగా చేపట్టనున్న భవనాల నిర్మాణాలు, భూ సేకరణ, భూ పరిపాలన అంశాలపై జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మంగళవారం జిల్లా స్థాయి సమిక్ష సమావేశం నిర్వహించారు. ఐడీఓసీ కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనలతో కలిసి భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి గ్రామపంచాయతీలో ఎస్‌హెచ్‌జీ ఫెడరేషన్ భవనాల నిర్మాణానికి 200 చదరపు గజాల విస్తీర్ణంలో అనువైన ప్రభుత్వ భూమిని గుర్తించాలని ఆదేశించారు. మహిళలకు ఉపాధి, శిక్షణ అవకాశాలు కల్పించేలా ఈ భవనాలు ఉపయోగపడతాయని తెలిపారు. అలాగే మండల కేంద్రాల్లో మండల సమాఖ్య భవనాల నిర్మాణానికి 400 చదరపు గజాల విస్తీర్ణంలో భూమి సేకరణను వేగవంతం చేయాలని సూచించారు. కొన్ని మండలాల్లో ఆహార ధాన్య నిల్వ గోదాముల నిర్మాణానికి 450 చదరపు గజాల విస్తీర్ణంలో భూమిని గుర్తించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వర్షాకాలంలో ధాన్యాన్ని సురక్షితంగా నిల్వ చేసేందుకు ఈ గోదాములు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రతి ..మిగతా 2లో

# పేదింటి ఆత్మ గౌరవం ఇళ్లు

### మహిళలకు ఇందిరమ్మ చీరలు

### మహిళల అభివృద్ధికి సంక్షేమ పథకాలు

### మహిళలు ఆర్థికంగా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యం

### జిల్లా కలెక్టర్ కే. హైమావతి



**దుబ్బాక, అక్షిత ప్రతినిధి :** మహిళల గౌరవం పెరిగేలా ప్రభుత్వం మహిళల కోసం ప్రత్యేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను చేపడుతుందని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు. మంగళవారం దుబ్బాక ఐఓసీలో ఇందిరా మహిళ శక్తి సంబరాల్లో భాగంగా దుబ్బాక పట్టణంలోని మహిళలకు జిల్లా కలెక్టర్ ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలను దృష్టిలో పెట్టుకొని వారు ఆర్థికంగా అభివృద్ధి చెందడమే వారి గౌరవం పెరిగేలా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుందని అన్నారు. ఇదే ఐఓసీ కార్యాలయంలో గతంలో గ్రామీణ ప్రాంత మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేయడం జరిగిందని ఇప్పుడు దుబ్బాక పట్టణంలోని ..మిగతా 2లో

# భూ భారతి గ్రామాల్లో రీ సర్వే

### ఎంపిక చేసిన రెవెన్యూ గ్రామాల్లో రీ సర్వేకు ఏర్పాట్లు

### సిసిఎల్ఎ కమిషనర్ లోకేష్ కుమార్




**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:** ఎంపిక చేసిన రెవెన్యూ గ్రామాలలో రీ సర్వేకు ఏర్పాట్లు పూర్తి చేయాలని సి సి ఎల్ ఎ కమిషనర్ లోకేష్ కుమార్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని సి సి ఎల్ ఎ కార్యాలయం నుండి రెవెన్యూ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ..మిగతా 2లో

# సమన్వయంతోనే సక్సెస్

### పకడ్బందీగా బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు

### శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి, మన్యంకొండ బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు సమన్వయంతో అధికారులు ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** జనవరి 28 నుండి మార్చి 5 వరకు జరుగనున్న శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి,మన్యం కొండ బ్రహ్మోత్సవాలను వివిధ శాఖల అధికారులు ..మిగతా 2లో

## మహిళా సంఘాల పటిష్ట వంతం



**మొదటి పేజీ తరువాయి...**

మండల కేంద్రంలో లైవ్‌లిహుడ్ వర్క్‌షెడ్‌ల నిర్మాణానికి మహిళా సమాఖ్య భవనాల సమీపంలో వివాద రహిత స్థలాలను గుర్తించాలని, భూ సేకరణ ప్రక్రియను రెండు రోజుల్లో పూర్తిచేయాలని తెలిపారు. భూభారతి పోర్టల్‌లో 60 రోజులకుపైగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వారం రోజుల్లో పరిష్కరించాలని తహసీల్దార్లను ఆదేశించారు.జాతీయ రహదారులు, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్, నవోదయ పాఠశాలలకు సంబంధించిన భూ సర్వే, భూ సేకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. జిల్లాలో చేపట్టనున్న రీ-సర్వే కార్యక్రమం భూ సమస్యలకు శాశ్వత పరిష్కారంగా మారుతుందని పేర్కొన్నారు.వరద ప్రభావిత ప్రాంతాలపై ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్ల ఏర్పాటుకు భూమి సేకరణ చేయడం ద్వారా గ్రామాలకు ఆదాయం పెరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## భూ భారతి గ్రామాల్లో రీ సర్వే






**మొదటి పేజీ తరువాయి...**

కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ), సర్వే ల్యాండ్ అధికారులతో భూభారతి గ్రామాల రి సర్వే పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సి సి ఎల్ ఎ కమిషనర్ మాట్లాడుతూ జిల్లాల వారీగా రీ సర్వేకు ఎంపికైన గ్రామాలలో ప్రక్రియ చేపట్టేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. లైసెన్సుడ్ సర్వేయర్లను ఆయా మండలాలకు కేటాయించాలని, 2వ గెజిట్ నోటిఫికేషన్ జారీ అనంతరం పూర్తి శాస్త్రీయ పద్ధతిలో సర్వే చేపట్టాలని, 22ఎ జాబితాను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు.

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ కె. హరిత, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, సర్వే ల్యాండ్ రికార్డ్ ఎ.డి. విజయ్ కుమార్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నక్షాలు లేని 37 రెవెన్యూ గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందని, మొదటి విడతలు ఈ గ్రామాలలో రీ సర్వేకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. 2వ గెజిట్ నోటిఫికేషన్ జారీ తర్వాత కార్యక్రమం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని, లైసెన్సుడ్ సర్వేయర్లను మండలాల వారీగా కేటాయించి సమన్వయం చేసుకుంటామని తెలిపారు. 22 ఎ నిషేధిత భూముల జాబితాను సిసిఎల్‌ఎకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబందిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతోనే సక్సెస్

**మొదటి పేజీ తరువాయి...**



సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. మంగళవారం శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి, మన్యం కొండ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై మన్యం కొండ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద వివిధ శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి కలెక్టర్ సమీక్షించారు బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆయా శాఖల అధికారులు తమ శాఖల వారీగా చేయవలసిన పనుల ఏర్పాట్లపై వివరించారు. బ్రహ్మోత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు హాజరు కానున్నందున ముఖ్యంగా ఫిబ్రవరి 1 రథోత్సవం, శని, ఆది వారాల్లో రద్దీ ఎక్కువగా ఉంటుందని, అందుకు కనుగుణంగా అధికారులు భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు భక్తుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కొండ పైన,దిగువన వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, అత్యవసర వైద్య సేవల కొరకు అంబులెన్స్ లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.మిషన్ భగీరథ అధికారులు భక్తులకు 24 గంటల పాటు నిరంతర తాగునీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భక్తుల స్నానాల అవసరార్థం కోనేరులో నీటి నిల్వ ఉండేటట్టు చూడాలని అన్నారు. మత్స్య శాఖ అధికారులు కోనేటి ప్రాంతంలో గజ ఈతగాళ్లను నియమించాలని అన్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు దేవాలయం పరిసర ప్రాంతాల్లో అక్రమ మద్యం, తాటి కల్లు, మాంసం విక్రయాలపై కఠిన నిఘా పెట్టాలని సూచించారు. అగ్నిమాపక శాఖ అధికారులు ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరిగిన వెంటనే స్పందించే విధంగా మొబైల్ టీం లతో పాటు రద్దీ రోజుల్లో అగ్నిమాపక వాహనం ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు.బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసి రవాణా సౌకర్యం కల్పించాలని కలెక్టర్ సూచించారు. కొండ పైకి భక్తులను తీసుకు వెళ్లేందుకు మినీ బస్సులను తగిన సంఖ్యలో ఏర్పాటు చేయాలని రవాణా శాఖ అధికారిని ఆదేశించారు. ఆర్.టి.సి.,దేవాలయ అధికారులు సమన్వయంతో భక్తులను పైకి తీసుకు వెళ్ళేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు.బస్సుల పార్కింగ్ కు,ట్రాఫిక్ నియంత్రణకు ఆర్.టి.సి,పోలీస్ శాఖ సమన్వయంతో చర్యలు తీసుకోవాలని అన్నారు విద్యుత్ శాఖ అధికారులు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేటట్టు చూడాలని అన్నారు.త్రాగు నీరు,పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు మున్సిపాలిటీ, పంచాయతీ శాఖా అధికారులు, శానిటేషన్, టాయిలెట్స్, శుభ్రత కు కావలసిన సిబ్బందిని నియమించాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణకు, పంచాయతీ ఎం.పి.ఓ.లు,పంచాయతీ సిబ్బందితో పాటు



భూత్పూర్ మున్సిపాలిటీ మహబూబ్ నగర్ నగరపాలక సంస్థ శానిటరీ సిబ్బందిని నియమించనున్నట్లు డిపిఓ తెలిపారు.. దుకాణాల యజమానులు షాపులు రోడ్డు పైకి రాకుండా ఏర్పాట్లు. చేయాలని, షాప్ ల ముందు డస్ట్ బిన్స్ ఏర్పాట్లు చేసుకుంటేనే దుకాణాలకు అనుమతివ్వాలని, శుభ్రతకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలని దేవాలయ అధికారులను ఆదేశించారు.ఫుడ్ ఇన్స్పెక్టర్ దుకాణాలను తనిఖీ చేసి ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించాలని ఆదేశించారు.

కొండ పై ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి అన్ని శాఖల అధికారులు తమ శాఖ తరపున సిబ్బందిని నియమించి విధులు నిర్వర్తించాలని సూచించారు.

అదనపు ఎస్.పి. ఎన్.బి.రత్నం మాట్లాడుతూ పోలీసు శాఖ తరపున బ్రహ్మోత్సవాల సందర్భంగా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు, దొంగతనాలు జరుగకుండా గట్టి నిఘా ఉంచుతామని అన్నారు. ఈ జాతర సందర్భంగా 702 పోలీసు సిబ్బందిని 5 సెక్టార్లలో, రెండు షిఫ్టులో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భద్రతా ఏర్పాట్ల కొరకు 100 సి.సి.టి.వి కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మన్యంకొండ ఆలయ ఈ. ఓ శ్రీనివాస రాజు ఆలయ చైర్మన్ అలహరి మధుసూదన్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహ రెడ్డి,ఆర్.డి.ఓ నవీన్ అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పేదింటి ఆత్మ గౌరవం ఇళ్లు

**మొదటి పేజీ తరువాయి...**

మహిళలకు 11105 చీరలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 26 వేల కొత్త రేషన్ కార్డులను ఇవ్వడమే కాకుండా పాత రేషన్ కార్డుల్లో 79 వేల పేర్లను అదనంగా చేర్చి లబ్ధి చేకూర్చడం జరిగిందని అన్నారు. ఉచిత బస్ కార్యక్రమం ద్వారా కోట్లాది రూపాయల విలువైన ఉచిత ప్రయాణాలు మహిళలు చేశారని తెలిపారు. సొంత ఇంటిలో నివసించాలనేది ప్రతి ఒక్కరి కల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో ఆ కల నెరవేరుతుందని తెలిపారు. ఇండ్లు లేని వారందరికీ సొంత ఇంటి అందించాలనేది రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయమని, దుబ్బాక నియోజకవర్గంలో మొదటి విడుదల 3500 ఇండ్లను మంజూరు చేయడం జరిగింది మరియు రానున్న ఏప్రిల్ నెలలో రెండో విడతలో మరో 3500 ఇండ్లను అర్హులైన వారికి అందించడం జరుగుతుందని, జిల్లావ్యాప్తంగా



12,500 మంజూరు చేయడం జరిగిందని ఇప్పటికే 80 శాతం ఇండ్ల నిర్మాణం గ్రౌండింగ్ జరిగిందని ఆయా స్థాయిలో డబ్బులు కూడా వారి అకౌంట్లలో ప్రభుత్వం జమ చేసింది. జిల్లాలో రైతు భరోసా కింద 390 కోట్ల రైతుల ఖాతాలో జమ చేశారు.గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు గృహాలకు ఉచిత కరెంట్ ఇవ్వడం జరుగుతుంది. వడ్డీలేని రుణాలు దుబ్బాక పట్టణంలో 1 కోటి 26 లక్షల ఆయా గ్రూపులకు అందజేయడం జరిగింది. ఇందిరమ్మ చీరలు పంపిణీ పట్టణంలో 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరకు హర్హులే గ్రూపులో ఉన్నవారికి మాత్రమే ఇస్తారనే అపోహ వద్దని తెలిపారు.మీ వార్డుల వారీగా అర్హత గల ప్రతి మహిళలకు అధికారులు చీరల పంపిణీ లో చేస్తారని వార్డు మహిళలు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు.ప్రభుత్వం అందించే అన్ని పథకాలను స్వీకరించి మహిళలకు ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా లబ్ది పొందాలని తెలిపారు. అనంతరం అధికారులతో కలిసి మహిళలకు ఇందిరమ్మ చీరలను అందజేశారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఆర్డీవో సదానందం, దుబ్బాక ఏఎంసి చైర్మన్ కొంగర రవి, అడిషనల్ డిఆర్డిఓ సుధీర్, పిడి మెప్మా హనుమంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్, తహసిల్దార్, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY

# మున్సిపల్ ఛైర్మన్ పీఠం ఎవరికి దక్కేనూ?

**ఆశావాహుల ఆశలు గల్లంతూ చేస్తూ రిజర్వేషన్**

**ఎల్లంపేట్ మున్సిపల్ చైర్ పర్సన్ రిజర్వేషన్ ఎస్టీలకు గోల్డెన్ ఛాన్స్**

**అందరికి అవకాశం ఇచ్చేలా అలియాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రిజర్వేషన్**

**మూడు చింతలపల్లి మున్సిపల్ చైర్మన్ రిజర్వేషన్ ఎస్సీ రావడంతో తగ్గిన జోష్**




**మేడ్చల్, అక్షిత ప్రతినిధి:** మున్సిపాలిటీల ఎన్నికలపై రాజకీ నాయకులు కసరత్తులు ప్రారంభించారు. ముఖ్యంగా మేడ్చల్ జిల్లాలో మూడు మున్సిపాలిటీలలో ఛైర్మన్, ఛైర్ పర్సన్ రిజర్వేషన్లు ఖరారు కావడంతో ఛైర్మన్ పై ఆశ పెట్టుకున్న వారి ఆశలు తారుమారు అయ్యాయి. చైర్మన్ పదవి కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడంతో పాటు, పార్టీ లకు చెందిన నాయకుల సపోర్ట్ కోసం చాలానే చేశారు. వివిధ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు తమకే ఛైర్మన్ అవకాశం ఉందని ఆశగా ఎదురుచూస్తే ఆ ఆశలు అరియాశలుగా మిగిలిపోయాయి. ఎవరు ఊహించని విదంగా ఛైర్మన్ ల రిజర్వేషన్లు రావడంతో ఆశావాహులు ఏం చేయాలో తెలియని అయోమయంలో పడిపోయారు. ఎల్లంపేట్ మున్సిపల్ చైర్మన్ కు ఊహకే అందరి రిజర్వేషన్ రావడంతో ఎస్టీ లకు గోల్డెన్ ఛాన్స్ దొరికిందని చెప్పాలి. ఒక మున్సిపల్ కి చైర్మన్ అయ్యే అవకాశం రావడం గొప్ప వరంగా ఎస్టీ లు భావిస్తున్నారు. అలియాబాద్ మున్సిపల్ చైర్మన్ రిజర్వేషన్ ఆశావహులకు కొంత మేరకు ఊరటిని ఇచ్చిందనే చెప్పొచ్చు. నాయకులకు చైర్మన్ అయ్యే అవకాశం లేకపోయినా జనరల్ మహిళ రావడంతో పలువురు ముఖ్య నేతలు వారి సతీమణులను పోటీలో దింపేందుకు సిద్ధం అవుతున్నారు. ఇక మూడు చింతలపల్లి మున్సిపల్ చైర్మన్ రిజర్వేషన్ చైర్మన్ కోసం పావులు కలిపిన నేతలకు కొంత మేరకు నిరాశనే మిగిల్చింది. ఎస్సీ రిజర్వేషన్ రావడంతో మూడు చింతలపల్లి మున్సిపాలిటీలో ఎన్నికల జోష్ తగ్గిందని ఓటర్లు చెపుతున్నారు.

**ఎల్లంపేట్ లో ఛైర్ పర్సన్ అయ్యే అవకాశం వీరికే**

ఎల్లంపేట్ మున్సిపల్ ఛైర్ పర్సన్ కు ఎస్టీ మహిళా రిజర్వేషన్ వచ్చింది. ఎల్లంపేట్ మున్సిపల్ లో ఛైర్ పర్సన్ పీఠం ఎక్కాలంటే కౌన్సిలర్ గా ఎస్టీ మహిళ గెలవాలి. ఈ మున్సిపాలిటీలో 24 వార్డులు ఉన్నాయి. ఇందులో 8వ వార్డు రావల్ కోల్ – సైదోనిగడ్డ తండా, 5వ వార్డు ఘనపూర్ కు ఎస్టీ మహిళ రిజర్వేషన్ వచ్చింది. ఇకా 4వ వార్డు రాజబొలలారం తండా, 9వ వార్డు సోమారం – సైదోనిగడ్డ తండా, 2వ వార్డు రావల్ కోల్ గ్రామాలకు ఎస్టీ జనరల్ వచ్చింది. 4, 9, 2 వార్డుల్లో మహిళలు పోటీ చేసి గెలిస్తే వారికి కూడా ఛైర్ పర్సన్ ఎయ్యే అవకాశం ఉంది.




**అలియాబాద్ ఛైర్ పర్సన్ సీటు ఎక్కేది వీరికే**

అలియాబాద్ మున్సిపల్ ఛైర్ పర్సన్ కు జనరల్ మహిళ రిజర్వే,న్ ఖరారు అయ్యింది. అలియాబాద్ మున్సిపల్ ఛైర్ పర్సన్ పీఠం దక్కాలంటే జనరల్ మహిళ గెలవాలి. ఈ మున్సిపాలిటీలో 20వ వార్డులు ఉన్నాయి. 2వ వార్డు తుర్కపల్లి బీసీ మహిళ, 4వ వార్డు తుర్కపల్లి జనరల్ మహిళ, 5వ వార్డు లాల్ గడి మలక్ పేట్ జనరల్ మహిళ, 8వ వార్డు అలియాబాద్ జనరల్ మహిళ, 9వ వార్డు అలియాబాద్ జనరల్ మహిళ, 10వ వార్డు మజీద్ పూర్ జనరల్ మహిళ, 14వ వార్డు  లాల్ గడి మలక్ పేట్ ఎస్సి మహిళ, 15వ వార్డు లాల్ గడి మలక్ పేట్ బీసీ మహిళ 16వ వార్డు లాల్ గడి మలక్ పేట్ బీసీ మహిళ, 20వ వార్డు అలియాబాద్ బీసీ మహిళ రిజర్వేషన్ రావడంతో వీరికి ఛైర్ పర్సన్ అయ్యే అవకాశం ఉంది. లేదంటే మిగిలిన వార్డులలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ రిజర్వేషన్ వచ్చిన చోట మహిళలు నిలబడి గెలిస్తే వారికి కూడా ఛైర్ పర్సన్ అయ్యే అవకాశం ఉంది.

**మూడు చింతలపల్లి ఛైర్మన్ లేదా ఛైర్ పర్సన్ పీఠం వీరికే అవకాశం**

మూడుచింతలపల్లి మున్సిపల్ ఛైర్మన్ లేదా ఛైర్ పర్సన్ కు ఎస్సీ జనరల్ రిజర్వేషన్ ఖరారు అయ్యింది. మూడుచింతలపల్లి మున్సిపల్ ఛైర్మన్ లేదా ఛైర్ పర్సన్ పీఠం దక్కాలంటే ఎస్సీ పురుషులు, మహిళలు గెలవాల్సి ఉంది. ఈ మున్సిపాలిటీలో 24 వార్డులు ఉన్నాయి. 4వ వార్డు మూడుచింతలపల్లి ఎస్సీ జనరల్, 11వ వార్డు పొన్నాల్ ఎస్సీ జనరల్, 18వ వార్డు కొల్తూర్ ఎస్సీ మహిళ, 19వ వార్డు కొల్తూర్ ఎస్సీ జనరల్, 21వ వార్డు ఎస్సీ మహిళ రిజర్వేషన్ వచ్చింది. ఈ 5 వార్డులలో గెలిచిన అభ్యర్తులకు ఛైర్మన్ లేదా ఛైర్ పర్సన్ అయ్యే అవకాశం ఉంది.

# పెన్షనర్ల సమస్యలపై అండగా ఉంటా



**కాజీపేట, అక్షిత ప్రతినిధి :** కాజీపేట రైల్వే సంఘ్ కార్యాలయంలో పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి  ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి ముందు ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను అధికారికంగా ప్రారంభించారు. అనంతరం సంఘం తరఫున విడుదల చేసిన పాకెట్ డైరీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ, పెన్షనర్లు సమాజానికి అందించిన సేవలు ఎనలేనివని, వారి సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా విశ్రాంత ఉద్యోగుల యోగక్షేమాల కోసం మాట్లాడుకునేందుకు భవన ఏర్పాటుకు సంబంధించి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి తప్పకుండా స్థల కేటాయింపు చేయిస్తానని తెలిపారు. పెన్షనర్ల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా పెన్షనర్లకు అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే





**సత్తుపల్లి అక్షిత న్యూస్:** సత్తుపల్లి పట్టణం లోని మునిసిపాలిటీ పరిధిలో 50 లక్షల రూపాయల పలు అభివృద్ధి పనులకు మంగళవారం రోజు శంకుస్థాపనలు చేశారు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. పట్టణంలోని జవహర్ నగర్ లో ఉన్న ఈద్గా ప్రహరీ గోడ నిర్మాణానికి, అలాగే ఎన్టీఆర్ నగర్ మసీదుకు ఇమాం నివాసానికి షెడ్డు నిర్మాణానికి, అలాగే సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నేత డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ , ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ కమిషనర్ నరసింహ,చల్లగుళ్ల నరసింహారావు, గాదె చెన్నారావు, జామే మస్జిద్ కమిటీ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్, సెక్రటరీ ఎండి కమల్ పాషా, తోట సుజల రాణి,షేక్ మౌలాలి, అబ్దుల్ అలీం,షేక్ రఫీ,షేక్ సర్దార్ బేగ్ , షేక్ రహమాన్, సయ్యద్ ఫయాజ్,కాంగ్రెస్ నాయకులు గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, షేక్ షఫీ,సుబానీ, షేక్ నాగుల్ మీరా,యండి గఫ్ఫార్, పింగిలి సామేలు, షేక్ ఇమాం,కనపర్తి కుమారి,పెద్దిరాజు,మిద్దె రామకృష్ణ, షేక్ మౌలానా, షేక్ బాజీ,అమీర్ జానీ,షేక్ యూసుఫ్, సయ్యద్ సలీం, మన్సూర్ అలీ,సయ్యద్ ఖలీల్ , రహమత్ పాషా, షేక్ ఇబ్రహీం వలీ, యండి యూనస్,యల్ ఐసి మీరా, షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**ఆత్మకూర్(ఎం)అక్షిత న్యూస్:** మండల పరిధిలోని లింగరాజు పల్లి గ్రామ నివాసి అయిన ఇంజమూరి రాములు ఇటీవల అనారోగ్య కారణంగా మృతి చెందారు,విషయం తెలుసుకున్న లింగరాజుపల్లి సర్పంచ్,ఆత్మకూర్ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు ఎర్ర సోమిరెడ్డి,రాములు కుటుంబ సభ్యులను కలిసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ..వైయస్సార్ ఫౌండేషన్ తరపున 10,000/– రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది,

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇంజమూరి బిక్షపతి,వార్డ్ మెంబర్స్ ఎడ్ల యకమ్మ,కావటి మల్లేష్,దుర్గం మల్లేష్,కావటి స్వామి,ఎర్ర లింగారెడ్డి,మెట్టు కృష్ణ రెడ్డి,వెంకటయ్య,శంకర్,కాశి, నాగరాజ్,మహేష్,శివ తదితరులు పాల్గొన్నారు,

## ప్రకృతి ప్రేరణతో అద్భుత డిజైన్లు

**ఆతిథ్య ఉపన్యాసంలో పేర్కొన్న ఐఐటీ హైదరాబాదు అధ్యాపకుడు డాక్టర్ ప్రభాత్ కుమార్**



**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి:** ప్రకృతి భౌతికశాస్త్రం నుంచి ప్రేరణ పొందిన ఆప్టిమైజేషన్ సూత్రాలు తక్కువ ఖర్చుతో కూడుకున్న,సమర్థవంతమైన నిర్మాణ డిజైన్లకు దారితీస్తాయని ఐఐటీ హైదరాబాదులోని మెకానికల్,ఏరోస్పేస్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రభాత్ కుమార్ అన్నారు.గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో'టోపాలజీ ఆప్టిమైజేషన్:సిద్ధాంత,ఆచరణ' అనే అంశంపై మంగళవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు.ఇంజనీరింగ్ డిజైన్, దాని సైద్ధాంతిక పునాదులు, ఆచరణాత్మక ఔచిత్యాన్ని డాక్టర్ ప్రభాత్ వివరించారు.ఏరోస్పేస్, ఆటోమోటివ్ ఇంజనీరింగ్ లో వాస్తవ-ప్రపంచ వినియోగాన్ని కూడా ప్రస్తావించడంతో పాటు, తగ్గిన పదార్థ వినియోగం, తక్కువ కార్యాచరణ ఖర్చులు, మెరుగైన సౌందర్యం అవసరమన్నారు.ప్రఖ్యాత ఇంజనీర్ రాబర్ట్ లె రికోలైస్ ను ఉటంకిస్తూ,'నిర్మాణ కళ అనేది రంధ్రాలను ఎక్కడ పెట్టాలో తెలుసుండాలని'డాక్టర్ ప్రభాత్ వ్యాఖ్యానించారు. ఇది నిర్మాణ పనితీరులో మెటీరియల్ లేఅవుట్,కనెక్టివిటీ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తుందని చెప్పారు.కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ రామశాస్త్రి వడాల అతిథిని స్వాగతించి, సత్కరించారు.ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎండీ అక్తర్ ఖాన్ అతిథిని పరిచయం చేశారు.అసిస్టెంట్ ప్రొఫెసర్,కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ నికుల్ జాని వందన సమర్పణ చేశారు.

## వ్యవసాయ యాంత్రీకరణ కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారి ఎం.రాధా**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** నేలకొండపల్లి మండలం లో వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద నేలకొండపల్లి మండలానికి గాను రోటవేటర్ (9) గడ్డిచుట్టే యంత్రం (స్ట్రా బేలర్) (1) మొక్కజొన్న వొలిచే యంత్రం (మేజ్ షెల్లర్ ) (1) సబ్సిడీ పై అందుబాటులో ఉన్నాయి. ఈ నెల 20 నుండి 22 వ తేదీ వరకు అప్లికేషన్లు స్వీకరించడం జరుగుతుందని నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారి రాధా ఓ ప్రకటనలో తెలిపారు.ఆసక్తి గల రైతులు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో (రైతు వేదిక) అప్లికేషన్లు సమర్పించగలరు. చిన్న సన్నకారు ఎస్సీ ఎస్టీ మరియు మహిళ రైతులకు 50% సబ్సిడీ, పెద్ద రైతులకు 40% సబ్సిడీ మీద ఇవ్వబడును.ఆసక్తి గల రైతులు దరఖాస్తు ఫారం తో పాటు ఆధార్ కార్డు జిరాక్స్ పట్టాదారు పాస్ బుక్కు ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ వ్యవసాయ అవసరాల నిమిత్తం జారీచేయబడినది జిరాక్స్ లతో సంప్రదించాలన్నారు. ఎకరం పైబడి ఉన్న రైతులు అర్హులన్నారు. రైతు యొక్క పాస్ పోర్ట్ ఫోటోలు(2) లతో సంప్రదించగలరు. పూర్తి వివరాలకు స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి ని సంప్రదించాలని కోరారు.

# నిర్లక్ష్యానికి కేరాఫ్ అడ్రస్‌గా ప్రభుత్వ ఆసుపత్రి

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** నిర్లక్ష్యానికి కేర్ ఆఫ్ అడ్రస్ గా ప్రభుత్వ ఆసుపత్రులు మారుతున్నాయి రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొందుర్గు ప్రభుత్వ ఆస్పత్రిలో గర్భవతుల అవస్థ పడుతున్నారు. రక్త పరిక్షలకోసం లైన్లో గంటల తరబడి గర్భిణులు వేచి ఉండాల్సిన దయనీయ పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

పలు సందర్భాల్లో ఉదయం పదకొండున్నార అయిన తెరవని ల్యాబతో ఇబ్బందులు పడుతున్నారు. కొందుర్గు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించకపోవడంపై స్థానికులు మరియు రోగులు తీవ్ర అసహనం వ్యక్తం






చేస్తున్నారు. ముఖ్యంగా రక్త పరీక్షల కోసం వచ్చే గర్భవతులు గంటల తరబడి వేచి చూస్తున్న సంఘటనలు వెలుగు చూస్తున్నయి.. వైద్య అధికారులు ఉదయం నిర్ణీత సమయానికి రాకపోవడంతో దూర ప్రాంతాల నుంచి వచ్చే రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉదయం 9 గంటలకే వైద్యులు అందుబాటులో ఉండాలి క్షేత్రస్థాయిలో ఇది అమలు కావడం లేదని ఆరోపణలు ఉన్నాయి. గర్భవతులు సాధారణ పరీక్షలు మరియు రక్త పరీక్షల కోసం ఉదయాన్నే ఆసుపత్రికి చేరుకుంటున్నారు. అయితే ల్యాబ్ టెక్నీషియన్ మరియు సంబంధిత సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో, వారు ఖాళీ కడుపుతోనే మధ్యాహ్నం వరకు వేచి ఉండాల్సి వస్తోంది. వైద్య అధికారి ఎప్పుడు వస్తారు అని అడిగితే రోగుల పట్ల కొందరు సిబ్బంది దురుసుగా ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వస్తారు కూర్చో అంటూ కనీస సౌకర్యాలు కల్పించడం లేదని బాధితులు పేర్కొంటున్నారు. రోగులకు సరైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వం చెబుతుండగా మరోవైపు జరుగుతున్నది అందుకు విరుద్ధంగా ఉందని విమర్శలున్నాయి ఇప్పటికైనా ఉన్నతాధికారులు తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## పరిసరాల పరిశుభ్రతలో మునిపంపుల ప్రజలు భాగస్వామ్యం కావాలి

**సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం**

**గ్రామంలో స్వచ్ఛ కార్యక్రమంలో భాగంగా మూసుకుపోయిన దారులు శుభ్రం**



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** పరిసరాల పరిశుభ్రత లో గ్రామ ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని పరిసర ప్రాంతాలను కలుషితం కాకుండా చూసుకోవాలని మునిపంపుల గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం తెలిపారు. గ్రామంలో ఒకటవ వార్డులో అపరిశ్రుభ్కతంగా పేరుకుపోయిన కంప చెట్లని, పిచ్చి మొక్కలని తొలగించి మూసుకుపోయిన రహదారులను జెసిబి తో శుభ్రం చేయించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటేశం మాట్లాడుతూ గ్రామంలో తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి గ్రామపంచాయతీ చెత్త ట్రాక్టర్ లో వేయాలని ఇంటి పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన పెంట దిబ్బలను, పిచ్చి మొక్కలను తొలగించుకోవాలని. ప్రధాన వీధుల్లోపరిసరాల శుభ్రతకు గ్రామపంచాయతీ బాధ్యతగా పనిచేస్తుందని గ్రామ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని గెలుపునిచ్చారు. పరిసరాల పరిశుభ్రతలో గ్రామ ప్రజలందరూ భాగస్వామ్యం అయినప్పుడే ఆరోగ్యకరమైన గ్రామంగా విలసిల్లుతుందని అన్నారు. గత పది రోజులుగా మూసుకుపోయిన ప్రధాన వీధులను శుభ్రం చేస్తూ పరిసరాల పరిశు భ్రత కు పాటుపడడం జరుగుతుందని అన్నారు.గ్రామంలో పేరుకుపోయిన చెత్తను తొలగిస్తున్నందుకు గ్రామ సర్పంచి వెంకటేశం కు గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ తాళ్ళ క్రాంతి కుమార్, వార్డు సభ్యులు యాదాసు మంగమ్మనర్సింహా, యాదాసు లక్ష్మణ్, గ్రామ ప్రజలు ఎండీ మైనొద్దీన్,కూనూరు లింగస్వామి,సప్పిడి భగవంత రెడ్డి, నోముల నర్సిరెడ్డి,ఎండీ బద్రోద్దీన్,శానగొండ శ్రీధర్,ఉయ్యాల స్టాలిన్,గ్రామ పంచాయతి సిబ్బంది బూడిద మారయ్య, కనుకుంట్ల భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ వ్యవసాయ ఉద్యమంకు కమ్యూనిస్టుల మద్దతు

**సమాజంను పట్టిపీడిస్తున్న కృత్రిమ ఎరువులను నిరోధించాలి**

**సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ కె. నారాయణ**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** సేంద్రియ వ్యవసాయం తోనే ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉంటారని అందు కోసం జరిగే ఉద్యమం కు కమ్యూనిస్టుల మద్దతు ఉంటుందని సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ కె.నారాయణ పేర్కొన్నారు. మండల కేంద్రంలో సిద్ధార్థ యోగ విద్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.వ్యవసాయం లో మార్పులు రావాలని కోరారు. గత వ్యవసాయం వైభవం రావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుత వ్యవసాయం కార్పోరేట్ కంపెనీలకు హాస్పిటల్స్ కు ఉపయోగపడుతుందని అన్నారు. సమాజం ను పట్టిపీడిస్తున్న ఎరువుల ను నిరోధించాలని సూచించారు. చిన్న జీయర్ లౌకికఆలోచనలు వున్న వ్యక్తి అన్నారు. తాను ఈ కార్యక్రమం కు వచ్చినందుకు విమర్శలు చేయవచ్చునని... కానీ వాటిని నేను లెక్క చేయనన్నారు. తాను చివర వరకు కమ్యూనిస్టుగానే ఉంటానని అన్నారు. సుఫలా యాత్ర కు తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో ఆర్టీఐ కమిషనర్ పీవీ శ్రీనివాస్ తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్ నల్లమల్ల వెంకటేశ్వరరావు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భానుప్రసాద్ సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్ మండల కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు బాలిన కృష్ణంరాజు పోలంపల్లి నారాయణ ఆలేటి ఉమామహేష్ ఎస్కె సత్తార్ మూడు శీను తదితరులు పాల్గొన్నారు.

# వలసలు.....ఆగేనా.....!

**ఉపాధి లభించేనా...?**

**సాగునీటి వ్యవస్థ అందుబాటులోకి వచ్చేనా...!**

**గ్రామాలు గిరిజన తండాలు వదిలి పెట్టీ..!**

**వలస బాట పట్టిన గిరిజనులు.!**

**లక్షలు పెట్టి బోర్లు వేసిన చుక్క నీరురాని వైనం..!**

**వ్యవసాయం వదిలి కూలీగా మారుతున్నా రైతన్న..!**



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** సాగు నీటి వ్యవస్థ అందుబాటులోకి వస్తుందన్న ఆశ ఆడి యశగా మారగా పేదరికం మధ్య గిరిజనం వలస బాట పడుతుంది. నిత్యం,దారిద్ర్యం,కరువు, వెంటాడే రంగారెడ్డి జిల్లా శివారులోని గిరిజన తండాలు దయనీయస్థితికి అర్థం పడుతున్నాయి..గడప గడపకు పేదరికం కొట్టుమిట్టాడుతోంది ఉమ్మడి రాష్ట్రంలో పాలమూరు రంగారెడ్డి జిల్లాలకు తీవ్ర అన్యాయమే జరిగింది. పొట్టచేత పట్టుకొని వలసలు వెళ్లిన అప్పటి పాలమూరు ఇప్పటి రంగారెడ్డి బిడ్డల కథవింటే గుండె చలించాల్సిందే.. కరువు ముందు పుట్టి ఆ తర్వాత ఈ గడ్డ పుట్టిందేమో.. అక్కడ నీటి ఆకలి కేకలు.. ఆకలి చావులు వినిపిస్తూనే ఉంటాయి.. వలస బతుకుల వెతలు కనిపిస్తాయి.. జిల్లాలోనీ చిట్ట చివరి ప్రాంతాలైన ఉమ్మడి కొందుర్గు, చౌదర్ గూడా మండల పరిధిలోని గాలిగూడ గ్రామ పరిధిలోని సంధ్యతండా, వాచ్యతండా,ధర్మేతండా, చెగిరెడ్డిఘనపూర్ పరిధిలోని చింతకుంట తండా వేపకుచ్చ తండా మెట్టుగడ్డ తండా గోవులబండ తండా వాచ్యాతండా దామరగిద్ద తండా దాస్యతండా ముష్టిపల్లి తండా సూర్యతండ ,దాస్య తండా, పిర్జాపూర్ తండా, కాస్లబాద్ తండా, ఇలా గిరిజన ప్రాంతాల ఇళ్లకు చాలా మటుకు తాలాలు వేసి గిరిజన తండాల నుండి గ్రామాలను నుండి వలస బాట పట్టారు. రైతులు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం చిట్ట చివరి లక్ష్మీదెవిపల్లి రిజర్వాయర్ నిర్మిస్తే ఈ ప్రాంత ప్రజలకు సాగు త్రాగునీరు కష్టాలు తీరి వలసలు ఆగే అవకాశాలు ఉన్నాయి...

ఎద్దు ఉంటే భూమి లేక భూమి ఉంటే ఎద్దు లేక ఎద్దు భూమి రెండు ఉంటే సాగునీటి వసతి లేక రైతులు దయనీయ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు..వ్యవసాయానికి సాగునీరు లేకపోవడంతో లక్షల రూపాయలు వెచ్చించి ఎన్ని బోర్లు వేసిన చుక్క నీరు రాకపోవడంతో తమ గ్రామాలను గిరిజన ప్రాంతాలను వదిలి నేటికి కూడా ముంబాయి మహారాష్ట్ర హైదరాబాద్ నగరాలకు వలసలు వెళ్తున్నారు ఈ ప్రాంత ప్రజలు... దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలు గ్రామాలు గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది.. ఈ మాట ప్రతిసారి పాలకులు చెప్పేవి మాత్రమే కానీ 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో నేటికి కూడా గ్రామీణ ప్రాంతాల నుంచి ముంబై మహారాష్ట్ర

హైదరాబాద్ నగరాల ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారు..గిరిజనులు తమ ఇండ్ల వద్ద వయసు పైబడిన వారిని వదిలేసి కూలిపని కోసం ముంబై బాట పట్టారు.. గిరిజన బిడ్డలు వ్యవసాయం చేసుకోవడానికి ఎంతోకొంత భూమి ఉన్న భూమిలో లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ఎన్ని బోర్లు వేసిన నీళ్లు రాకపోవడంతో అప్పులపాలై ముంబాయి మహారాష్ట్ర ప్రాంతాలకు బ్రతుకుతెరువు కోసం బొంబాయి బాట పట్టారు.

పల్లె కన్నీరు పెడుతుందో కనిపించని కుట్రల నా తల్లి బంది అయిపోతుందో కనిపించని కుట్రల అనే దుస్థితిలో సాగునీటి వ్యవస్థ లోపం ఈ జిల్లాకు శాపంగా మారింది.. నేటికీ పూర్తికాని పాలమూర్ రంగారెడ్డి ఎత్తిపోతల పథకం రాష్ట్రం విడిపోయిన పనులు ఈ ప్రాంతంపై పాలకుల నిర్లక్ష్యం ఎంత ఉందో ఇట్టే అర్థమవుతుంది జిల్లాల్లో కోయిల్ సాగర్ బీమా కల్వకుర్తి నెట్టెంపాడ్ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాల పనులు మందకొడిగా సాగుతున్నాయి ఈ రెండు ప్రధాన నదులు జిల్లా మీదుగా ప్రవహిస్తున్న సాగునీటికి కరువే ఏర్పడింది.. గ్రామాల్లో పనులు దొరక్క ఉన్నవారిని బ్రతికించుకోవడం కోసం అలుపెరుగని యుద్ధమే చేస్తున్నరు తెలంగాణ ప్రాంత ప్రజలు వలసలు వెళ్లి జీవనం సాగిస్తున్నారు తెలంగాణ వచ్చిన తర్వాత తమ బ్రతుకులు బాగుపడతాయని అనుకున్నారు కానీ అంతకంతకు దుర్భరంగా మారుతున్నాయి.. ఈ ప్రాంతానికి సాగునీరు ఎప్పుడు అందుబాటులోకి వస్తుందోనని రైతన్నలు కళ్లల్లో ఒత్తులు వేసుకుని ఎదురుచూస్తున్నారు.

## మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి : సర్పంచ్ దున్నా శ్రీనివాస్



**నడిగూడెం, అక్షిత న్యూస్:** మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి పెట్టి నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ నిర్వాహకులను కోరారు.మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలోని నర్సరీలో మొక్కల పెంపకంకు సంబంధించిన పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మొక్కలు పెంపకంలో జాగ్రత్తలు పాటించి, అనుకున్న లక్ష్యం మేరకు మొక్కలు పెంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీవో రవి నాయక్,ఈసీ శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజ్,వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్,దున్నా లింగయ్య,దున్నా మనిషా ప్రదీప్,పోలేబోయిన విజయ నాగరాజు,గుండు మహీంద్ర ప్రసాద్,కాసాని గోపినాథ్,షేక్ నాజియా రియాజ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్,పల్లపు శ్రీను,గుండు చిన్న శ్రీను,యలక సంజీవ రెడ్డి,మౌలాన,తరుణ్ రెడ్డి, టిపి అంజిరెడ్డి,ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, ఉపాధి కూలీలు లక్ష్మి, అలివేలమ్మ,శ్రీలేఖ,నాగలక్ష్మి, నాగమ్మ పాల్గొన్నారు..

## వేమన పద్య పఠన పోటీలలో టాలెంట్ స్కూల్ విద్యార్థులకు బహుమతులు



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపురంలో ఉన్న వేమన ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వేమన పద్య పఠన పోటీలలో స్థానిక సత్తుపల్లి టాలెంట్ స్కూల్ 2వ తరగతి విద్యార్థులు పి శ్రీమాన్విత, వి.స్నేహ సాయి, ఎం జాన్విక, జె శ్రీరిశ్వంత్, షేక్ ఆస్పియా 100 పద్యాలు చూడకుండా దారళంగా చెప్పి షీల్డ్, ప్రశంసా పత్రాలు, వేమన బుక్స్ బహుమతులుగా పొందారు. విజేతలను టాలెంట్ స్కూల్ యాజమాన్యం మరియు ఉపాధ్యాయ బృందం అభినందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో టాలెంట్ స్కూల్ కరెస్పాండెంట్ పులి శ్రీనివాసరావు మాట్లాడుతూ వేమన పద్యాలు చదవటం వల్ల నైతిక మానవ విలువలు పెంపొందిస్తాయని, మాతృభాష పట్ల మమకారం జ్ఞాపకశక్తిని పెంచుతాయని అన్నారు. టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ పులి అరుణ మాట్లాడుతూ యోగివేమన తన పద్యాల ద్వారా తెలుగు ప్రజల జీవితాలను, సమాజంలోని మంచి చెడులను సామాన్య మానవులకు సైతం సులభంగా అర్థమయ్యేలా సరళమైన భాషలో వివరించారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఇన్చార్జ్ శంకర్ మరియు ఉపాధ్యాయులు విజయలక్ష్మి, గంగాదేవి, మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మైనారిటీ ఖమ్మం గర్ల్స్1 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీలో

# ఐఐటీ, నీట్ ఉచిత కోచింగ్ ప్రవేశాలు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం నగరం రాపర్తి నగర్ లో ఉన్న తెలంగాణ మైనారిటీ ఖమ్మం గర్ల్స్?1 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ లో 2026- 27 విద్యా సంవత్సరానికి గాను ముస్లిం విద్యార్థినులకు ప్రాధాన్యతగా ఐఐటీ ?జేఈఈ మరియు నీట్ ఉచిత సమగ్ర కోచింగ్ ప్రవేశాలు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ అఖిల ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ కళాశాలలో డిజిటల్ తరగతులు టాప్ పబ్లికేషన్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ స్టడీ మెటీరియల్ అనుభవజ్ఞులైన అధ్యాపకులు ద్వారా శిక్షణ అందించబడుతుందని తెలిపారు. గత విద్యా సంవత్సరాల్లో ఈ కళాశాల నుండి ఎంబిబిఎస్ నిట్ లు ప్రముఖ ఇంజినీరింగ్ మరియు ఫార్మసీ కాలేజీల్లో ప్రవేశాలు అలాగే రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించినట్లు వెల్లడించారు. విద్యార్థినులకు ఉచిత హాస్టల్ సౌకర్యం నాణ్యమైన




భోజనం ఉత్తమ విద్యా వాతావరణం కల్పించబడుతుందని పేర్కొన్నారు.ఖమ్మం మరియు కొత్తగూడెం జిల్లాలకు చెందిన ముస్లిం విద్యార్థినులకు ప్రాధాన్యతగా ఒకే ఒక్క సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ తెలంగాణ మైనారిటీ గురుకుల కళాశాల ఖమ్మం గర్ల్స్?1 మాత్రమే ఉండటంతో సీట్లు పరిమితంగా ఉన్నాయని తెలిపారు. తమ కళాశాలలో సీట్ల ఎంపీసీ మైనారిటీ ? 30, నాన్ మైనారిటీ ? 10 బైపీసీ మైనారిటీ ? 30 నాన్ మైనారిటీ ? 10 సీట్స్ గా ఉన్నాయని పేర్కొన్నారు.

ఈ ప్రవేశాల కోసం స్క్రీనింగ్ పరీక్ష ఫిబ్రవరి 12న నిర్వహించనున్నట్లు కూడా తెలిపారు.

ఆసక్తి గల విద్యార్థినులు టీజీమ్రేస్ తెలంగాణ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 91543 65017 నెంబర్ నందు మరియు రాపర్తి నగర్ కళాశాల నందు సంప్రదించి దరఖాస్తులు సమర్పించగలరని ప్రిన్సిపాల్ అఖిల ఒక ప్రకటనలో తెలియచేశారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కలెక్టర్



వరంగల్, అక్షిత బ్యూరో: వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో 15 కోట్ల వ్యయంతో చేపట్టనున్న మౌలిక వసతుల అభివృద్ధికి సి.సి. రోడ్లు, డ్రైనేజీలు ఇతర అభివృద్ధి పనులకు మంగళవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తో కలసి వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## నెక్కొండ తొలి గ్రామసభలో కీలక నిర్ణయం: కుక్కల బెడదకు శాశ్వత పరిష్కారం!

**జనవాసాల నుండి సురక్షిత షెల్టర్లకు తరలింపు**

**బుధవారం నుంచే ప్రత్యేక ఆపరేషన్: సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్**

**ప్రజల రక్షణే మా బాధ్యత: నెక్కొండ ఎస్సై మహేందర్**



నర్సంపేట అక్షిత ప్రతినిధి: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం తన ప్రస్థానాన్ని ప్రారంభించింది. మంగళవారం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ అధ్యక్షతన జరిగిన మొట్టమొదటి గ్రామసభలో ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులపై పాలకవర్గం తక్షణమే స్పందించింది. గ్రామంలో వీధి కుక్కల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను గ్రామస్తులు సభ దృష్టికి తీసుకువచ్చారు.

**సురక్షిత తరలింపునకు ఆదేశాలు:**

ప్రజల విన్నపాలపై మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ స్పందిస్తూ.. కుక్కలకు ఎలాంటి హాని కలగకుండా, వాటిని సురక్షితంగా పట్టుకొని జనావాసాలకు దూరంగా ఉన్న పునరావాస కేంద్రాలకు (షెల్టర్ హోమ్స్) తరలిస్తామని ప్రకటించారు. బుధవారం నుంచే ఈ ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే కోతుల సమస్య నివారణకు దాతల సహకారం తీసుకుంటామని, గ్రామంలోని ఇతర మౌలిక వసతుల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని సర్పంచ్ ప్రజలకు హామీ ఇచ్చారు.

**అభివృద్ధిలో పోలీసుల భాగస్వామ్యం:**

ఈ సభలో పాల్గొన్న నెక్కొండ ఎస్సై మహేందర్ మాట్లాడుతూ.. ప్రజల శాంతిభద్రతల పరిరక్షణతో పాటు, గ్రామాభివృద్ధిలో పోలీసు శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. సర్పంచ్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు పోలీసుల తరపున పూర్తి సహకారం ఉంటుందని ఎస్సై భరోసా ఇచ్చారు. వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రజల ఫిర్యాదులను స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, ఉప సర్పంచ్ సింగం శ్రావణి, పంచాయతీ ఈవో సదానందం, వార్డు సభ్యులు, హైస్కూల్ హెచ్ఎం శ్రీదేవి, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు మరియు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల వలయంలో
# చెరువుగట్టు క్షేత్రం

**ఆదాయం వస్తున్నా మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు విఫలం!!**

**సమస్యల తీర్చాలని భక్తుల డిమాండ్ !**

**ఈ నెల 23 నుండి 30 వరకు స్వామి వారి బ్రహ్మోత్సవాలు**





నార్కట్ పల్లి, అక్షిత న్యూస్: తెలంగాణలో రెండవ అతిపెద్ద ప్రముఖ సుప్రసిద్ధ శైవక్షేత్రం శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో అమావాస్య సందర్భంగా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి మొక్కులు చెల్లించుకుంటారు. అమావాస్య, పౌర్ణమి, బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ పరిసరాల్లోని కోనేరు వద్ద ఏర్పాటు చేసిన అశుభ్రతతో, కోనేరులో వాటర్ బాటిల్స్ ,నిమ్మకాయలు, గుమ్మడికాయలు భక్తులు తడి బట్టలతో అక్కడే వదిలేసిన తీరు వర్ణనాతీతం అమావాస్య , పౌర్ణమి సందర్భంగా మూడు గుండ్ల దర్శనానికి, చేరడానికి కనీసం మూడు గంటల



సమయం పడుతుండడంతో భక్తులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నెల 23 నుంచి 30 తారీఖు వరకు స్వామి కళ్యాణ మహోత్సవం జరగవలసి ఉండగా, అధికారులు ఇంతవరకు ఏమాత్రం పట్టించుకోకపోవడం గమనార్హం. చెరువుగట్టు గుట్టపై, ఉన్న ఆలయ ప్రాంగణంలో చెత్తా చెదారలతో దర్శనమిస్తున్న పట్టించుకునే నాథుడే లేడు. ముఖ్యంగా అమావాస్య, పౌర్ణమి వంటి రోజులలో లక్షలాది మంది వచ్చే భక్తులకు (50,000+) సరైన ఆధునిక మరుగుదొడ్లు, మెరుగైన గిరిప్రదక్షిణ మార్గాలు ఇతర సౌకర్యాలు లేకపోవడం ఒక ప్రధాన సమస్యలునవి. భారీ రద్దీని నియంత్రించడానికి పోలిసులు , అగ్నిమాపక సిబ్బంది ఈ సమయంలో భద్రతా ఏర్పాటు మరియు సౌకర్యాల నిర్వహణ సవాలుగా ముందు ఉన్నాయి. ప్రసాదాల తయారీ సమయంలో సిబ్బంది గ్లౌజులు ,టోపీలు ధరించకపోవడం వంటి పరిశుభ్రత లోపాలు గతంలో గుర్తించబడ్డాయి, ఆలయానికి ఉన్న భూమి, నిధులు ఉన్నప్పటికీ, ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి లేకపోవడం, భవిష్యత్తు అవసరాల కోసం మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలసి ఉంది. భక్తులకు సరైన త్రాగునీటి వసతి లేకపోవడం, నీళ్ళ బాటిళ్లను అధిక ధరలకు విక్రయించడం,ఆలయ సత్రా లలో గదులు దొరకకపోవడం, అదనపు డబ్బులు చెల్లించి రావాడం 2025 ఫిబ్రవరిలో జరిగిన బ్రహ్మోత్సవాల సమయంలో ఓ మహిళ భక్తురాలిని ఎస్ఐ దురుసుగా తోయడం, అమావాస్య రోజున బైక్ దొంగతనం లాంటి సంఘటనలు జరుగుతున్నాయి.

ఈ సారి జరిగే బ్రహ్మోత్సవాలకు సమస్యలు తీర్చాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

## గ్రామ పంచాయతీ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు
# ఆర్టీఐ బోర్డుల లోపాలు..!

**ఆర్టీఐ సతీష్**

**గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఆర్టీఐ బోర్డులు తప్పనిసరి**

**సమాచార హక్కు చట్టం ఉల్లంఘనలపై చర్యలు అవసరం**

**ఆర్టీఐ సతీష్**
**ఆర్టీఐ రక్షక్ వ్యవస్థాపక అధ్యక్షులు**

రామన్నపేట అక్షిత ప్రతినిధి: సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం గ్రామ పంచాయతీ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆర్టీఐ బోర్డులు స్పష్టంగా, అప్డేట్ చేసి ఉంచడం తప్పనిసరి అని చట్టం స్పష్టంగా పేర్కొంటోందని ఆర్టీఐ రక్షక్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్టీఐ సతీష్ అన్నారు. అయితే, అనేక గ్రామ పంచాయతీలు, మండల కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాలు, జిల్లా కార్యాలయాల్లో ఆర్టీఐ బోర్డులు లేకపోవడం, పాత సమాచారం ఉంచడం, పిఐఓ, మొదటి అప్పిలేట్ అధికారుల వివరాలు ఇవ్వకపోవడం, చదవడానికి వీలులేని విధంగా బోర్డులు చెరిగిపోవడం వంటి ఉల్లంఘనలు ప్రతి కార్యాలయంలో స్పష్టంగా కనిపిస్తున్నాయి.

**సమాచార హక్కు చట్టం లోని నావఇ-బితినీని 4 (1)(బి ) ఏమంటుంది?**



సమాచార హక్కు చట్టం సెక్షన్ 4 (1)(బి ) ప్రకారం 17అంశాలు ప్రతి ప్రభుత్వ అధికారి (పబ్లిక్ అథారిటీ) తన విధులు, అధికారాలు

పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ పేరు, హోదా ఫస్ట్ అప్పిలేట్ అథారిటీ వివరాలు ఆర్టీఐ దరఖాస్తు విధానం ప్రజలకు సులభంగా కనిపించే విధంగా ప్రదర్శించాలి. ఆర్టీఐ బోర్డులు పెట్టడం ఈ సెక్షన్ కింద తప్పనిసరి అధికారుల బాధ్యత. "ప్రజలు అడగకముందే సమాచారం స్వచ్ఛందంగా (సుమోటో) గా అందించాలి" ఆర్టీఐ బోర్డు పెట్టకపోవడం అంటే స్వచ్ఛంద సమాచార వెల్లడి చేయకపోవడమే. ఆర్టీఐ బోర్డు లేకపోవడం లేదా పాత సమాచారం ఉంచడం అంటే ప్రజల మౌలిక హక్కుల ఉల్లంఘన పరిపాలనా నిర్లక్ష్యం ఇది చట్టపరంగా ఫిర్యాదు చేయదగిన అంశం.

**ఏ ఏ కార్యాలయాల్లో తప్పనిసరిగా ఉండాలి?**
**ఆర్టీఐ బోర్డులు తప్పనిసరిగా ఉండాల్సిన కార్యాలయాలు:**

గ్రామ పంచాయతీ కార్యాలయాలు మండల పరిషత్ (ఎంపిడిఓ) కార్యాలయాలు, మున్సిపాలిటీ / కార్పొరేషన్ కార్యాలయాలు జిల్లా కలెక్టర్ కార్యాలయం, అన్ని శాఖల జిల్లా, రాష్ట్ర కార్యాలయాలు ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు, పి ఎస్ యు లు. ప్రస్తుత పీఐఓ / మొదటి అప్పిలేట్ అధికారుల వివరాలు తప్పనిసరిగా అప్డేట్ చేయాలి సమచార హక్కు చట్టం లోని సెక్షన్ 4 ఉల్లంఘనలపై చర్యలు తీసుకోవాలి చట్టం అమలుకు అన్ని జిల్లాల కలెక్టర్లు పర్యవేక్షణ బాధ్యత తీసుకోవాలి.

**ప్రభుత్వ కార్యాలయంలో ఆర్టీఐ బోర్డు లేకపోతే లేదా తప్పుగా ఉంటే:**

సమాచార హక్కు చట్టం సెక్షన్ 4 (1)(బి) కింద ఆర్టీఐ అప్లికేషన్, కలెక్టర్‌కు ఫిర్యాదు, స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషన్‌కు కంప్లైంట్ చేయవచ్చని చట్టం సూచిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అన్ని కార్యాలయాల్లో యూనిఫాంగా ఆర్టీఐ బోర్డులు ఏర్పాటు చేయాలనీ ఆర్టీఐ రక్షక్ సంస్థ కోరుతుంది.

# ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలపై రంగారెడ్డి జిల్లా మైనార్టీ సెల్ తీవ్ర ఆగ్రహం..

### రంగా రెడ్డి జిల్లా మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ అయాజ్ అహ్మద్ ఖాన్..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:** పాతబస్తీలో ముస్లింలు విద్యుత్ బిల్లులు, ఆస్తి పన్నులు చెల్లించడం లేదని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై రంగా రెడ్డి జిల్లా మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ అయాజ్ అహ్మద్ ఖాన్ తీవ్రంగా ధ్వజ మెత్తారు. ఈ ఆరోపణలు ముస్లిం సమాజాన్ని కించపరిచేలా ఉన్నాయని, ఎంపీ తక్షణమే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అయాజ్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మరొకసారి తమ నీచమైన రాజకీయ ఎత్తుగడలకు తెరలెపి మత విద్వేశాలు సృష్టించి ఎన్నికల్లో లబ్ధిపోందాలని ప్రయత్నిస్తున్న కోంద విశ్వేశ్వర్ రెడ్డి మరియు బిజెపి పార్టీ కుట్రలు చేస్తూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తుంది.

జి హెచ్ ఎం సి జోన్ల మార్పుల పట్ల అభ్యంతరం తెలిపె హక్కు నికు ఉన్నది కాని చార్మినార్ జోన్లో ఉంటున్న మైనార్టీ సమాజాన్ని కించపరిచే హక్కు కోండాశవిశ్వేశ్వర్ రెడ్డికి లేదు అని తెలియజెస్తున్నమని తెలిపారు.

నిరాధారమైన ఆరోపణలు చేస్తూ పాతబస్తీ ప్రజలు పన్నులు కట్టరనేది బీజేపీ ఎంపీ చేస్తున్న నిందలు అబద్ధమని కొట్టిపారేశారు. రికార్డులు పరిశీలిస్తే పాతబస్తీ నుంచి కూడా ప్రభుత్వానికి భారీగా ఆదాయం వస్తోందని, బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ఒక సమాజాన్ని కింద పరుచుతు ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని హెచ్చరించారు.

ముస్లింలపై వివక్ష ఒక నిర్దిష్ట వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఎంపీ యొక్క వివక్షాపూరిత ధోరణికి అద్దం పడుతోందని విమర్శించారు. సమాజంలో మతపరమైన విభజన తీసుకురావడమే బీజేపీ లక్ష్యమని ఆయన ధ్వజమెత్తారు.

తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ముస్లిం సమాజం మనోభావాలను దెబ్బతీసినందుకు కొండా విశ్వేశ్వర్ రెడ్డి తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలి. ఒక ఎంపీగా అందరినీ సమానంగా చూడాల్సిన వ్యక్తి, ఇలా ఒక వర్గాన్ని కించపరచడం దురదృష్టకరం, బిజెపి నీచ రాజకీయాలకు నిదర్శనంఅని అన్నారు.

రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసమే అభివృద్ధిపై చర్చించే సత్తా లేకనే బీజేపీ నేతలు ఇలాంటి మతపరమైన చిచ్చు పెడుతున్నారని అయాజ్ అహ్మద్ ఖాన్ విమర్శించారు. గంగా-జమున తెహజీబ్‌కు నిలయమైన హైదరాబాద్‌లో శాంతిని దెబ్బతీయాలని చూస్తే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు.

ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో ముస్లిం సమాజం తరపున ఆందోళనలు ఉధృతం చేస్తామని అయాజ్ అహ్మద్ ఖాన్ హెచ్చరించారు.

# పకడ్బందీగా భూధార్ సర్వేకు సన్నద్ధం కావాలి

### సి.సి.ఎల్. ఎ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్



**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** భుదార్ సర్వే ద్వారా పకడ్బందీగా ఎంజాయ్మెంట్ సర్వే చేసేందుకు సన్నద్ధం కావాలని సి.సి.ఎల్. ఎ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్ సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్లతో భుదార్ సర్వే, రోవర్ పరికరం, లైసెన్స్ పొందిన సర్వేయర్ల మండలాల కేటాయింపు పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ భారతి చట్టం ప్రకారం భుదార్ చేసేందుకు పైలెట్ ప్రాజెక్టు కింద ప్రతి జిల్లా నుండి 70 గ్రామాలను ఎంపిక చేసి అందులో ఎంజాయ్మెంట్ సర్వే చేయాల్సి ఉందని, అంతకంటే ముందుగా అసలు మ్యాపింగ్ లేని రాష్ట్రంలోని 373 గ్రామాల్లో ముందుగా సర్వే చేసేందుకు సన్నద్ధం కావాలన్నారు. ఖచ్చితత్వం తో కూడిన సర్వే చేసేందుకు ఇప్పటికే కొన్ని రోవర్ పరికరాలను జిల్లాలకు కేటాయించడం జరిగిందని వాటిపై సర్వేయర్లకు పూర్తి శిక్షణ ఇవ్వాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలోని 15 మండలాల్లోని 70 గ్రామాల్లో ఎంజైమెంట్ సర్వే నిర్వహించేందుకు ఇప్పటి వరకు 3 రోవర్స్ యంత్రాలను పంపడం జరిగిందనీ వాటిపై సర్వేయర్లకు శిక్షణ సైతం ఇవ్వడం జరిగిందన్నారు. మ్యాపింగ్ లేని 373 గ్రామాల జాబితాలో వనపర్తి జిల్లా లేనందున పైలెట్ ప్రాజెక్ట్ గా చేపట్టే 70 గ్రామాల్లో ఎంజాయ్మెంట్ సర్వే ప్రభుత్వ ఆదేశాల మేరకు షెడ్యూల్ వచ్చినపుడు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎ.డి.సర్వే ల్యాండ్ పి. శ్రీనివాస్, ఎస్.డి.యం శిల్ప, సి సెక్షన్ సూపరింటెండెంట్ మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# బస్సు సర్వీసుని పునరుద్ధించాలి..

### యాదగిరిగుట్ట అసిస్టెంట్ డిపో మేనేజర్ కి వినతి పత్రం



**ఆత్మకూర్(ఎం)అక్షిత న్యూస్:** మోత్కూరు నుండి పనకబండ,పుల్లాయిగూడెం,కూరెళ్ళ,తుక్కాపురం,వయ ఆత్మకూర్ మీదుగా హైదరాబాద్ వరకు ఆర్టీసీ బస్సు సర్వీసులను గతంలో నడిచిన విషయాన్ని గుర్తు చేస్తూ బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని కోరుతూ..ఆయా గ్రామాల సర్పంచులు యాదగిరిగుట్ట డిపో అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు,బస్సు సౌకర్యం లేక ప్రయాణికులు, విద్యార్థులు,ఉద్యోగస్తులు ఇబ్బందులు పడుతున్నారని వారు తెలియజేశారు,విషయంపై డిపో మేనేజర్,అసిస్టెంట్ మేనేజర్ స్పందించి సమ్మక్క సారక్క జాతర అనంతరం బస్సులు నడిపిస్తానని హామీ ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమంలో పనకబండ,పుల్లయిగూడెం,కూరెళ్ళ,తుక్కపురం గ్రామాల సర్పంచులు,రేణుక, రామలింగయ్య,ముత్తమ్మ, శ్రావణి,మాజీ సర్పంచులు భాషబోయిన ఉప్పలయ్య,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ యోగా పోటీల్లో గిరిజన గురుకుల విద్యార్థుల ప్రతిభ

### అండర్17 వయో విభాగంలో రిథమిక్ ఫేర్ కేటగిరీలో పథకాలు సాధించిన రమ్య ,సహస్ర




**భద్రాద్రి కొత్తగూడెం ,అక్షిత ప్రతినిధి:** మహారాష్ట్ర రాష్ట్రం జల్గాన్‌లో జనవరి 17 నుంచి 19వ తేదీ వరకు నిర్వహించిన 69వ ఎస్‌జీఎఫ్ జాతీయ స్థాయి యోగా పోటీల్లో మణుగూరు గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు.అండర్?17 వయో విభాగంలో రిథమిక్ ఫేర్ కేటగిరీలో పోటీపడ్డ విద్యార్థులు ఎం. రమ్య , బి. సహస్ర తమ ప్రతిభతో జాతీయ స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు.ఈ విజయం సాధించిన విద్యార్థులను (టీజీటిడబ్ల్యూఆర్‌టీసీ) పాఠశాల ప్రిన్సిపాల్ రాణి, ఆర్ సి ఓ అరుణకుమారి, వ్యాయామ ఉపాధ్యాయురాలు వైనాల కావ్య, పీఈటీ సుజాత, జేవీపీ సుజాత, ఎస్‌వీపీలు సునీత, సరస్వతి తదితరులు అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.విద్యతో పాటు క్రీడలు, యోగా వంటి శారీరక, మానసిక అభివృద్ధి సాధనల్లో గిరిజన విద్యార్థులు ముందుకు రావడం ఆనందకరమని వారు పేర్కొన్నారు. ఈ విజయం ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.

## గ్రామాభివృద్ధే లక్ష్యంగా సర్పంచుల శిక్షణ తరగతులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అక్షిత ప్రతినిధి:** గ్రామ పంచాయితీల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సుపరిపాలన అందించాలనే లక్ష్యంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ సర్పంచులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా సోమవారం ప్రారంభమైన తరగతులకు మంగళవారం రెండో రోజుగా మణుగూరు మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయితీ సర్పంచులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ, తమకు సర్పంచులుగా ఎన్నికై ప్రజలకు సేవ చేసే అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గ్రామాల అభివృద్ధికి, ప్రజల శ్రేయస్సుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తామని తెలిపారు.

పంచాయితీ రాజ్ చట్టాలు,నిబంధనలకు లోబడి పారదర్శకంగా పాలన సాగిస్తూ గ్రామ పంచాయితీలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఈ శిక్షణ తరగతులు దోహదపడతాయని సర్పంచులు అభిప్రాయపడ్డారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో అశ్వాపురం ఎంపిడిఓ జి. ముత్యాలరావు (ట్రైనింగ్ మాస్టర్), మణుగూరు మేజర్ పంచాయితీ సర్పంచ్ కలబోయిన మాధవరావు (సమితి సింగారం), విప్పల సింగారం సర్పంచ్ పాల్వంచ రాములు, కూనవరం సర్పంచ్ ఏనిక స్వేత, ముత్యాలమ్మ నగర్ సర్పంచ్ జంపేశ్వరి, లంకమల్లారం సర్పంచ్ పూనెం రమేష్, కట్టుమల్లారం సర్పంచ్ జగిడి ప్రసాద్, గుట్టమల్లారం సర్పంచ్ కారం పూజిత, తోగ్గుడెం సర్పంచ్ మడకం కృష్ణ, పగిడేరు సర్పంచ్ కుంజ శ్రావణ్ కుమార్, సాంబాయిగూడెం సర్పంచ్ చిడెం ఉషారాణి, దమ్మక్కపేట సర్పంచ్ మడి స్వరూప, తిర్లపూరం సర్పంచ్ పాయం చిట్టెమ్మ, రామనుజారం సర్పంచ్ కాలం కల్పన తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన రేషన్ డీలర్ల సంఘం



**వలిగొండ /అక్షిత న్యూస్:** వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామ రేషన్ డీలర్ జూలకంటి శ్రీధర్ భార్య జూలకంటి సరస్వతి మరణించిన సందర్భంగా జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం తరపున 50,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం లో సమక్షంలో జిల్లా డీఎస్ఓ రోజా రాణి చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్రమంలో మండల తశీహల్దార్ దశరథ డి టి సి ఎస్ బాలమణి  జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు అలగల రాజన్న జిల్లా ఉపాధ్యక్షులు సుర్వీ వెంకటేశం గౌడ్ తోట సువర్ణ నర్సిరెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి సునీత శ్రీనివాస్ మోత్కూరు ఐఎం జి పాయింట్ అధ్యక్షులు సైదులు గుండాల మండల అధ్యక్షులు హరికిషన్ , వలిగొండ మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పాశం స్వామి కార్యదర్శి ఎం డి ఫరిదా జహంగీర్ డీలర్లు కృష్ణారెడ్డి , స్వామి  అండాలు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# అక్షిత ప్రతి అక్షరం సువర్ణం..సుమధురం

**ప్రజల చేతుల్లో పాశుపతాస్త్రం**

**స్ఫూర్తిదాయక కథనాలతో ప్రజల మన్ననలు పొందిన అక్షిత**

**పత్రిక యజమాన్యానికి హృదయపూర్వక అభినందనలు శుభాకాంక్షలు**

**నీలం మధు ముదిరాజ్**

**అక్షిత జాతీయ తెలుగు దినపత్రిక నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించిన మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్**



**పటాన్‌చెరు, అక్షిత ప్రతినిధి :** అక్షిత ప్రతి అక్షరం... సువర్ణం..సుమధురంగా ప్రజల చేతుల్లో పాశుపతాస్త్రంగా పరిఢవిల్లుతుందని

కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. మంగళవారం చిట్కుల్ లోని ఎన్ఎంఆర్ కార్యాలయంలో  నీలం మధు చేతుల మీదుగా 2026వ నూతన సంవత్సర క్యాలెండర్ ను అక్షిత తెలుగు జాతీయ దినపత్రిక పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్చార్జ్ సయ్యద్ మాజీద్ అలీతో కలిసి ఆవిష్కరించారు. అక్షిత యజమాన్యానికి విలేకరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్ఫూర్తిదాయక కథనాలతో ప్రజల మన్ననలు పొందిన పత్రిక అక్షిత అని ప్రశంసించారు. రాష్ట్ర ప్రజలకు అక్షిత అక్షరాలతో చైతన్యవంతులను చేస్తూ పత్రిక అభివృద్ధి బాటలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.నూతన సంవత్సరం పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలందరి జీవితాల్లో మంచి మార్పులకు దారి తీయాలని కోరారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ఎన్నో ప్రజా సమస్యలకు పరిష్కారం చూపిందన్నారు. ఇంకనూ మరింత ప్రగతి పథంలో పయనించాలని ఆకాంక్షించారు.

## క్రీడ పోటీలు మన స్నేహబంధానికి సూచిక

**మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**కేపీఎల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులను అందజేసిన అంజయ్య యాదవ్**





**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** గ్రామీణ స్థాయిలో నిర్వహించే క్రీడల పోటీలు మన స్నేహబంధానికి సూచికగా నిలుస్తాయని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు . మంగళవారం షాద్ నగర్ నియోజకవర్గం కొందుర్గు మండల కేంద్రంలో కేపీఎల్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో భాగంగా విజేతలకు బహుమతులను అందజేసిన అనంతరం మాట్లాడారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులు ఉత్తమ ప్రతిభను చూపి జాతీయ, అంతర్జాతీయ క్రీడల పోటీలలో రాణించాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించే క్రీడలు ప్రజల మధ్య సంబంధాలను పెంచడంతోపాటు సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని చెప్పారు. ఇటీవల కాలంలో క్రీడల పోటీలు తరచుగా కొనసాగడం సంతోషకరమని, క్రీడలు ఆరోగ్యాన్ని అందిస్తాయని, నాయకత్వ లక్షణాలతో పాటు పట్టుదలను పెంపొందిస్తాయని చెప్పారు. క్రీడాకారులకు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆర్థిక సాయం అందజేయడం పట్ల స్థానిక క్రీడాకారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్,  స్థానిక సర్పంచ్ ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ మాణయ్య, మాజీ సర్పంచ్ రామకృష్ణ, సర్పంచులు రాములు, శేఖర్, నాయకులు చందు, యాదగిరి, శుకూర్, వెంకటయ్య, రాజనరసింహా రెడ్డి, సున్నాల శ్రీను, రమేష్, సంజీవ, వాసురి, పద్మారావు, ప్రశాంత్, చెన్నయ్య, సాయి, సచిన్ తదితరులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో చిల్లర రాజకీయ గొడవలు సృష్టిస్తున్నది మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**మునగాల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు  జైపాల్ రెడ్డి**



**అక్షిత న్యూస్ మునగాల :** కోదాడ అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైన బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ సుమారు రెండున్నర సంవత్సరాలు ముఖం చాటేసి ఇటీవలే జరిగిన స్థానిక ఎన్నికల గెల్పోటములను దృష్టిలో పెట్టుకొని  మునగాల మండలంలో చిల్లర రాజకీయ గొడవలు సృష్టిస్తున్నది మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్  అని కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి అన్నారు మంగళవారం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ  మండలంలో సస్యశ్యామలంగా ఉన్న గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ సహకారంతో అధికార పార్టీ నాయకులపై అబండాలమోపే విధంగా గొడవలు సృష్టించి  స్థానిక ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి పై ఇష్టాంసారంగా ఆరోపణలు చేయడం ఇకపై మానుకోవాలని తీవ్రంగా ఖండించారుమాజీ ఎమ్మెల్యే మల్లయ్య కు కోదాడ నియోజక ప్రజలు ప్రజాతీర్పు ద్వారా తగిన గుణపాఠం చెప్పిన ఇంకా బుద్ధి మారలేదని ఆవేదన వ్యక్తం పరిచారుఈ కార్యక్రమంలో మునగాల గ్రామ ఉపసర్పంచ్ కాసర్ల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.